# రాచకొండ రామాయణం

**రామాయణాన్నే మళ్ళీ మళ్ళీ తెచ్చి మూచ్చిలించడం కన్నా రామకోటి రాసుకోవడమే బెటరని శ్రీశ్రీ గోలెడుతున్నా పట్టించుకోక రాచకొండ విశ్వనాథశాస్త్రిగారు రామాయణం రాస్తే ఇలా వుంటుంది–**

ఆరిన్ని మహారాజుగోరంటేనే అందరికీ తెలుస్టి. ఉంకోలా తెల్టు. దెశిరెదుడుగోరంటే ఎవురోగానీ పట్టుకోరు. ఆరు, మా ఎస్పీ గోరు జిల్లాని రూలింగ్ జేస్తున్నట్టుఅయోధ్య అనే ఊరిన్ని రూలింగు జేస్తన్నారు. మంచోరేనా? అంటే మంచోరే. చెడ్డోరేనా? అంటే చెడ్డోరే. అది కొందరికి, ఇది కొందరికి.

రాజుల్లో ఎవడి మోడసు ఆడిది. మోడసు అంటే రూలింగు జేసే పద్ధతన్నమాట. ఒకుళ్ళా ఉంకోడు వుండడు. మా మారాజు గోరిది శానా సరసమైన మోడసు. ఆరి రూలింగులో సారా యేపారస్తులు, ముండల కంపినీవోళ్ళు.ముష్టోళ్ళు. కుష్టోళ్ళు. నోట్టో నాలిక లేనోళ్ళు. బొడ్లో కత్తి గలోళ్ళు. కొబ్బరికాయలు కొట్టేవాళ్ళు. లింగాలిన్ని మింగేవాళ్ళు అంతా సుకంగా బతికేస్త న్నారు.

ఆరికి నలుగురు కుమార్లు. రామ చెంద్రుడు, లచ్మనుడు, భరతుడు, నాలుగో ఆడిపేరు కొంచెం పెద్దది. శతురుగున్నడు. పేరు తప్ప కతలో కేరెక్టరేవీ లేనోడీడు. వాగ్గియండి.

ఓ సుట్టు విశివామిత్రుడుగారు ముందుగా కబురు పెట్టేగుంటా వచ్చిసిన్ని సీట్లో బాసిం పిట్టా ఏసేసుకుని "రాజా!" అనీసేరు. "ఆయ!"అని బదులెచ్చేప్పేరు మారాజుగోరు. ఆరప్పుడే పలారం చేసొచ్చేరు. సయ్యం కాలం. కొత్త లావెండార్డరు సర్కులు ముండల కంపెనీ రెయిడు చేసినట్టు సూరుడు ఊరిన్ని ప్రెచండంగా రెయిడు జేశేస్త న్నాడు.

వచ్చిన పని చెప్పేరు విశివామిత్రుడు గోరు. అదిని మారాజుగారు వణికిపోనా రండి. ఆరి గుండె ఆగిపోనాదండి. ఆరి మీసం వాలిపోనాదండి. ఆరి ముఖం పాలి పోనాదండి. ఆరి గొంతు మూతడిపోనా దండి.

"ఇదేం ఊసు ఇశివేమిత్రుడుగోరూ? రాచ్చసులిన్ని సంపేలంటే నేనొస్తాను. పొల్దింటే మా వాళ్ళందరూ పారొస్తారు. ఎయ్యిమందో దానిమీద ఇంకో అయిదు నూర్లో సైన్యం వస్టి. మావందరవూ చేయ లేనిది నా బుడ్డ ఎదవ, నా ప్రేణం, నా రావుడు ఏటి శేస్తాడు?" అనీసి ఆరి చేతులు పుచ్చుకున్నారు.



దానికి విశివామిత్రుడు గోరు ఉగ్గర నరిసిమ్మూర్తి అయిపోయేరు.అగ్గి రావుడై పోయి తిట్లు లంకిచ్చుకున్నారు.అంతలొక్కి వశిష్టులోరొచ్చి దశిరెదుడుగోరు తెలక అలగన్నారని సరదబోయేరు. అందుకు విశివేమిత్రుడు గోరు మరింత ఉగ్గురుడై పోయేరు.

"ఈడికా తెల్దు? తెలకపోటానికి ఈడేం నిన్న పుట్టేడా, మొన్న పుట్టేడా? ఉంచేసు కున్నాళ్ళని మినాయించినా మూకొందలేభై మందిని వొక్క సేత్తో నుట్టుకొస్త న్నాడు. ఈడికా తెల్దు? ఒకుళ్ళకి తెలీకుండా ఒకుళ్ళకి పాసెం పంపకంలో మాయజేశిస్సి, ఒకళ్ళకి తక్కువ పోసెప్పి, ఒకుళ్ళకి ఎక్కువ పోసెప్పి చలాయిచ్చు కొచ్చేస్తు న్నాడు. ఈడికా తెల్దు? ఈ హరికతలు నాకాడ తీసి పెట్టు. రావుడిన్ని నాతో అంపి స్తావో లేదో చెప్పు! అంపిస్తే ఆడు బాగు పడిపోతాడు. ఎనకాదేవో నీ రాజ్యెం బూడిదై పోద్ది! నీ పెళ్ళాలు ముండ మోసే స్తారు" అనిసిన్ని గబాల్న లెగిసి ఎళ్ళ బోయేరు ఇశివామిత్రుడు గోరు.

మారాజుగోరు అమాంతం ఆరి కాళ్ళమీద పడిపోయి తవరు క్షమించే నంటేగానీ నెగను అని చెప్పిసిన్ని ఆరు క్షమించేదక్క నెగనేదు. ఆరు క్షమించెక్క, ఈరు నెగిసి, రావుడిన్ని, ఆడి బ్రెదర్నీ అట్టుకురా అని ఆర్డరు బజాయించి, ఆరొచ్చేక ఇసయం బోదశెసిన్ని. విశివేమిత్రుడిగోరెంట తోలెసిన్ని. తన పెళ్ళాల బొట్టు నిలిపెప్పి. గుండెలనిండా గాలి పీల్చెప్పి కూలబడి పోనారు.

అడివిలో జింకలిన్ని కుక్కలిన్ని సూసు కుంట ఎల్తా కతలు చెపుతున్నారు ఇశివే మిత్రుడుగోరు. ఉన్నట్టుండి రాములోరి వయిపు తిరిగి "రుసులోరికి, రాచ్చసుడికి తేడా ఏటో నీకెరికెట్రా రావుడూ?" అనడి గేరు. "తెల్దు ఎటో తవరే సెలవీండి" అన్నాడురావుడు."రాచ్చసుడు పులిలాటోడు రుసీ అంతే! అయితే ఇక్కడో సిన్న లొసు గుంది" ఆగేరు విశివామిత్రుడుగోరు.

"రాచ్చసుడు ఆరం కోసం అడివంతా తిరగాల!ఏటాడాల!అప్పుడుగానీ ఆడికిఆరం దొక్కదు. రుసి అట్టాగాదు. ఆడు కాలుమీద కాలేసుకుని జింక చర్మం పర్చుకుని సల్లిగా కూసుంటాడు. ఆరం ఆడిన్ని ఎతుక్కుంటా ఆడిదగ్గరికే వస్టి" బోదజీశేరు రుసిగోరు.

అంతలొక్క ఊపుగా గాలొచ్చెసిన్ని. ఇష్ల వాల్లో రాజుగోర్లు ఎగిరిపోయినట్టు. విశివా మిత్రుడిగోరి పిలక ఊడిపోయి గాల్లో తేలింది.

"వచ్చెసిన్నింది దొంగ లం....." అనిసిన్ని విశివేమిత్రుడుగోరు గడగడా వొణికిపోయి, రావులోరి దాటుకెళ్ళి "జోరు చేసీ రావా! బాణవొదిలీ! దాన్ని చంపీ" అని గోలెట్టే సేరు.

తాటకండీ బాబూ ఆవిడ పేరు. ఆవిడ వైనం చూస్తే బ్రమ్మకైనా గుబులు పుట్టు కొస్టి. ఆవిడ చూపు చూస్తే కొజ్జీవోడికైనా గుబులు పుట్టుకొస్టి....

(ఇలా సాగుతుంది రాచకొండవారి సాంప్రదాయం ప్రకారం. రచన ముగిసే దాకా నమ్మకం లేదు మరి!)

—మందడి తిలక్